




# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

పేజీలు : 4 వెల రూ.4/-

సంపుటి : 7 సంచిక : 198

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శుక్రవారం 15 డిసెంబరు 2023


## తెలంగాణ నూతన అసెంబ్లీ స్పీకర్ గా గడ్డం ప్రసాద్ కుమార్





**హైదరాబాద్,కలంకౌంటర్ :** తెలంగాణ నూతన అసెంబ్లీ స్పీకర్ గా గడ్డం ప్రసాద్ కుమార్ ఎన్నికయ్యారు. స్పీకర్ పదవి కోసం మరెవరూ నామినేషన్ వేయకపోవడంతో గడ్డం ప్రసాద్ స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రకటించారు. స్పీకర్ గా గడ్డం ప్రసాద్ బాధ్యతలను స్వీకరించాలని అక్బరుద్దీన్ కోరారు. ప్రొటెం స్పీకర్ ఆహ్వానం మేరకు స్పీకర్ గా గడ్డం ప్రసాద్ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం గడ్డం ప్రసాద్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, కేటీఆర్ తదితరులు తోడ్కొని వచ్చి స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టారు. ఆ తర్వాత సభలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయన ఛైర్ వద్దకు వెళ్లి అభినందనలు తెలిపారు. ప్రస్తుతం స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన శాసనసభ కొనసాగుతోంది.

## పేదల బతుకులు మారుస్తాం

- పవన్ కన్నా బర్రెలక్క ఎంతో బెటర్
- చుక్కలు చూపిస్తానన్న పవన్‌కు డిపాజిట్ కూడా రాలేదు
- నాన్ లోకల్ ప్యాకేజీ స్టార్..బాబు ఇంకో పార్ట్‌నర్
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి
- వైఎస్సార్ సుజలధార డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టును ప్రారంభించిన సీఎం జగన్
- రూ.700 కోట్ల వ్యయంతో నిర్మించిన సుజలధార ప్రాజెక్టు జాతికి అంకితం
- శ్రీకాకుళం జిల్లా పలాసలో రూ.85 కోట్ల వ్యయంతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ సెంటర్-200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన సీఎం









**శ్రీకాకుళం జిల్లా,కలంకౌంటర్ :** ఉద్దానంలో కిడ్నీ బాధితుల సమస్య ఒక్కరోజులో వచ్చింది కాదని, గత పాలకుల హయాంలోనూ ఈ సమస్య ఉందని.. పేదల ప్రాణాలంటే చంద్రబాబుకు లెక్కే లేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మండిపడ్డారు. కుప్పం నియోజవర్గానికి కూడా నీరు అందించలేదని, సొంత నియోజకవర్గాన్ని కూడా పట్టించుకోని చంద్రబాబుకు ఉత్తరాంధ్ర మీద ఏం ప్రేమ ఉంటుందంటూ సీఎం దుయ్యబట్టారు. శ్రీకాకుళం జిల్లా పలాసలో రూ.85 కోట్ల వ్యయంతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్

- 4లో

## జగన్‌రెడ్డిని సాగనంపేందుకు ప్రజలు సిద్ధం

- రాష్ట్రంలో ఎక్కడ చూసినా వైసీపీ అరాచక పాలనపైనే చర్చ
- తుపాన్లను ఆపలేకపోవచ్చు కానీ నష్టాన్ని నియంత్రించవచ్చు
- ప్రాజెక్టుల నిర్వహణకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు
- అంగన్వాడీల న్యాయపోరాటానికి టీడీపీ అండ
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



**గుంటూరు,కలంకౌంటర్ :** తుపాను లాంటివి వచ్చినప్పుడు దాన్ని మనం ఆపలేకపోయినా కలిగే నష్టాన్ని నియంత్రించగలమని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తుపానుకల్ల కలిగే నష్టాన్ని తగ్గించడంలో, సహాయక చర్యలు చేపట్టడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు నాయుడు మాట్లాడారు. 'పోలవరం పూర్తయితే ఆ జాలాలు కృష్ణా డెల్టాకు వస్తాయి. పోలవరంలో ఎప్పుడూ నీళ్లు త్వరగా వస్తాయి. గోదావరి వరదలు కూడా ముందుగానే వస్తాయి. నవంబరు, డిసెంబరు నెలలో తుపానులు ఎక్కువగా వస్తాయి. పట్టిసీమ ద్వారా సకాలంలో సాగునీరు ఇస్తే నవంబర్ కంటే ముందే పంట చేతికొస్తుంది. తుపాను నుంచి బయటపడే అవకాశం ఉంటుంది. పులిచింతల జలాలు అత్యవసర పరిస్థితుల్లో తాగు, సాగు నీటి అవసరాలకు వినియోగించాలి. విధిలేని పరిస్థితుల్లో పులిచింతల ప్రాజెక్టును ఆపరేట్ చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఏడుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కరవు కారణంగా 26 లక్షల ఎకరాల్లో పంటలు వేయలేకపోయారు. వేసిన కొన్ని చోట్ల వర్షాలు లేక, దిగుబడి రాక అరకొర పంట వచ్చింది. నీటిపారుదల రంగంపై రాష్ట్ర ప్రభుత్వం శీతకన్ను వేసింది. రాష్ట్రంలోని ప్రాజెక్టులను కనీసం నిర్వహించచలేకపోయింది. వైసీపీ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయే పరిస్థితికి వచ్చింది. పులిచింతల ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయినా ప్రభుత్వం పట్టించుకోలేదు. గుండ్లకమ్మ గేట్ల మరమ్మతుల కోసం టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. రాష్ట్ర ప్రభుత్వంపై విశ్వాసం లేక గుత్తేదారులు ఆసక్తి చూపలేదు. ప్రాజెక్టుల నిర్వహణ సరిగా లేక పొలాలకు ఇవ్వాల్సిన నీళు వృథాగా పోయాయని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

**22 లక్షల ఎకరాల్లో పంట నష్టం :** 15 జిల్లాల్లో 22 లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. మురుగు కాలువల నిర్వహణ సరిగా ఉంటే నష్టం తీవ్రత తగ్గేది. విపత్తులు వచ్చినప్పుడు ప్రజల్లో భరోసా కల్పించాలి. తుపాను కారణంగా రైతులు ఎంత పంట నష్టపోయారో ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రకటించలేదు. జాతీయ విపత్తు సమయంలో కేంద్ర ప్రభుత్వాన్ని అప్రమత్తం చేయాలి. జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్రానికి నేను లేఖ రాశా. విపత్తు కారణంగా రూ.3,711 కోట్ల నష్టం జరిగిందని చెబుతున్నారు. రహదారులకు రూ.2,600 కోట్ల మేర నష్టం వాటిల్లిందని తెలుస్తోంది. పంట నష్టం కేవలం రూ.700 కోట్లు మాత్రమే

- 2లో







# పలనాటి వీరుల తిరణాల సందర్భంగా పులిహోర పంపిణీ



**కారంపూడి( పల్నాడు జిల్లా),కలంకౌంటర్ :** పల్నాడు జిల్లా కారంపూడి పట్టణం నందు చెన్నకేశవ స్వామి దేవాలయం ఎదురు గల శ్రీ వీరాంజనేయ షిరిడి సాయి గురుస్థాన మందిరము కమిటీ వారి ఆధ్వర్యంలో సీఐ డి రవి కుమార్ ఎస్సై జి వీరాంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొని పులిహోర పంపిణీ ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సన్నిధి జగన్మోహన్రావు ఆతుకూరి సురేష్ ఆతుకూరి సాంబశివరావు ఏచూరి శంకర్రావు వెంపటి రామాంజనేయులు కొత్త మాస్ రామ్మోహన్రావు ఆతుకూరి హనుమంతరావు గొడవర్తి శివరామకృష్ణ సన్నిధి శ్రీనివాసరావు మరియు వీరాంజనేయ షిరిడి సాయి మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల్ని ఆదుకోవాలి - అఖిలపక్షం డిమాండ్






**మచిలీపట్నం,కలంకౌంటర్ :** రాష్ట్రంలో తుఫాను తాకిడికి గురై నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వరి పంట నష్టపోయిన వారికి ఎకరానికి 40000 ఉద్యానవన పంట నష్టపోయిన వారికి ఎకరానికి75000 ఇవ్వాలని కృష్ణాజిల్లా మచిలీపట్నంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చౌక్ నందు ధర్నానిర్వహించి డి ఆర్ ఒ పెద్ది రోజా కి వినతి పత్రం అందజేశారు.

# పీర్ల చావిడి స్థలాన్ని రక్షించండి



**పిడుగురాళ్ళ,కలంకౌంటర్ :** పట్టణం లో సుమారు 100 సంవత్సరాల క్రితం నుండి ముస్లిం మైనారిటీలు పీర్ల చావిడి, హోమగుండం నిర్మించుకొని ఎంతో పవిత్రంగా ప్రతి సంవత్సరం పీర్ల పండగ జరుపుకునేవారు ,కొంత మంది హోమ గుండాన్ని ధ్వంసం చేసి కబ్జా చేయాలని ప్రయత్నం చేశారు. కబ్జా చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని, పిడుగురాళ్ల పట్టణ ముస్లిం మైనార్టీ సోదరులకు న్యాయం చేయాలని కమిషనర్ కి వినతి పత్రం అందించారు.. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు షేక్ సైదా, గురజాల నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ ముజీబ్, షేక్ వాచర్ బుడే మేస్త్రి, నరసరావుపేట పార్లమెంటు టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇర్షాద్, షేక్ మోమిన్ సైద, షేక్ నన్నేసా, కరాటే బాబు, రఫీ, రెహమాన్, ముస్తఫా, ఏటీఎం,ఈసూబ్,అకని, పూలు, ఆర్తి బాబు, మెట్ట సైద మరియు పట్టణం ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు

# అంగన్వాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

● మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరావు



**పిడుగురాళ్ళ,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ అంగన్ వాడి వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం సి.ఐ.టి.యు (%జుఖ%) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా పట్టణంలో ఐసిడిఎస్ కార్యాలయం సమీపంలో ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (పల్నాడు ఏరియా కమిటీ) ఆధ్వర్యంలో నిర్వహించిన నిరవధిక సమ్మెకు గురువారం గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు సంఘీభావం తెలిపి, మద్దతు ప్రకటించి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు టీడీపీ, జనసేన నాయకులు మద్దతు

● మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్





**అవనిగడ్డ,కలంకౌంటర్ :** అంగన్వాడీ కార్యకర్తల ఉద్యమాన్ని అణచివేసేలా వైసీపీ ప్రభుత్వం వ్యవహరించటం వైసీపీ నిరంకుశ వైఖరికి, నియంత పాలనకు ప్రత్యక్ష నిదర్శనమని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. అవనిగడ్డ ఐసీడీఎస్ కార్యాలయం వద్ద మూడవ రోజు సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు టీడీపీ, జనసేన నాయకులు మద్దతు తెలిపారు. ప్రజాస్వామ్యబద్దంగా ముఖ్యమంత్రి అయిన జగన్మోహనరెడ్డి బాధ్యత మరిచి నాలుగున్నర ఏళ్లుగా ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛ హరించి కేసులతో వేధిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగులు తమ న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారం కోసం గత మూడు రోజులుగా ఆందోళనలు చేస్తుంటే ప్రభుత్వం వారి డిమాండ్స్ పరిశీలించకుండా, వారి ఉద్యమాన్ని అణచివేసే ధోరణిలో ఆలోచించడం దారుణమని అన్నారు. జగన్ ప్రభుత్వంలో నిరంకుశమైన వ్యవహార ధోరణితో కూడిన నియంత పాలన కొనసాగుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో అంగన్వాడీ ఉద్యోగులకు 10,500 రూపాయల గౌరవ వేతనం ఇచ్చేవారని, వైసీపీ వచ్చిన తర్వాత కేవలం వారికి 1000 రూపాయలు మాత్రమే పెంచారని అన్నారు. జగన్మోహనరెడ్డి తన పాదయాత్రలో అంగన్వాడీ ఉద్యోగులకు ఎన్నో వాగ్దానాలు చేసారని, వాటిని ఎందుకు అమలుపరచడం లేదని అన్నారు. పైగా ఆందోళన విరమించి వెంటనే విధులలో చేరకపోతే వారిని విధుల నుండి తొలగిస్తామని బెదిరించడం, వాలంటీర్లను అంగన్వాడీలను తెరవమని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అంగన్వాడీ లు అక్రమమైన కోరికలు కోరడం లేదని, సుప్రీం కోర్టు కూడా వీరికి అనుకూలంగానే తీర్పుని ఇచ్చిందని గుర్తుచేశారు. ఉద్యోగుల న్యాయమైన కోరికలు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కానీ అది విస్మరించి అణచివేత ధోరణిని అవలంబిస్తున్నారని అన్నారు. అంగన్వాడీ కార్యకర్త హనుమాయమ్మ ను ట్రాక్టర్ తో తొక్కించి చంపిన పాపం జగన్మోహనరెడ్డిదేనని, వేధింపులు తట్టుకోలేక మరో అంగన్వాడీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం చేయడం వంటి ఘటనలు జగన్మోహనరెడ్డి నిరంకుశ పాలనకు ప్రత్యక్ష సాక్ష్యాలుగా చెప్పవచ్చని అన్నారు. అంగన్వాడీల సమస్యలు తీర్చుతాను, తెలంగాణ లో కంటే ఎక్కువ జీతం ఇస్తానని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని పోలీసులతో లాఠీలతో కొట్టించారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నందుకు జీతాలు పెంచమని అంగన్వాడీ ఉంద్యోగులు కోరడం జగన్మోహనరెడ్డి కి తప్పుగా కనిపిస్తుందా అన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తూ క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు అమల్లో కీలకపాత్ర పోషిస్తున్న అంగన్వాడీ ఉద్యోగులంటే జగన్ కి ఎందుకంత చులకన అని ప్రశ్నించారు. జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీ ఉద్యోగులు ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలకు సైతం దూరమయ్యారని అన్నారు. ఆదాయ పరిమితి నిబంధనలతో సంక్షేమ పథకాలలో కోత పెట్టారని అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు చెల్లించాలని, పెన్షన్, పీఎఫ్, ఈఎస్ ఐ, గ్రాట్యుటీ వంటివి అమలు చేయాలని నాలుగేళ్లుగా కోరుతున్నా ప్రభుత్వం పెడచెవిన పెడుతూనే ఉందన్నారు. నా మహిళలు, నా ఎస్సి నా బిసి అనే జగన్మోహనరెడ్డి కి అంగన్వాడీ కార్యకర్తలు మహిళలు, బీసీలు, ఎస్సీలు అనే సంగతి తెలియదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం 26,000రూపాయలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు అన్ని సంక్షేమ పథకాలను అమలుపరచాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని అన్నారు.

# జగన్‌రెడ్డిని సాగనంపేందుకు ప్రజలు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

జరిగిందన్నారు. కరవు, తుపానులు వస్తే ఏం చేయాలో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియదు.

**అంగన్వాడీల న్యాయపోరాటానికి టీడీపీ అండ :** అంగన్వాడీల న్యాయ పోరాటానికి టీడీపీ అండగా ఉంటుంది. ఆందోళనలు అణచివేస్తామని అనడం ప్రభుత్వానికి మంచిది కాదు. ఒక్క ఛాన్స్...పాపం ప్రజలకు శాపంగా మారింది. ఇంత వ్యతిరేకత వచ్చిన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. 24 శాతం నిరుద్యోగంతో ఏపీ నంబర్ వన్‌గా ఉంది. వైసీపీ నేతల లెక్కలు మొత్తం తారుమారు అయ్యాయని చంద్రబాబు అన్నారు.

**జగన్‌రెడ్డిని సాగనంపేందుకు ప్రజలు సిద్ధం :** రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్‌రెడ్డిని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయం. రాష్ట్రంలో ఎక్కడ చూసినా వైసీపీ అరాచక పాలనపైనే చర్చ జరుగుతోంది. 2024 ఎన్నికల తర్వాత వైకాపా ఉనికే ఉండదు. ఓటమి భయంతోనే వైసీపీ అభ్యర్థులను అటుఇటు మారుస్తున్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులకు ట్రాన్స్‌ఫర్లు ఉంటాయని ఇప్పుడే తెలిసింది. ఈసారి టీడీపీ అభ్యర్థుల ఎంపికలో సరికొత్త సాంకేతికత ఉపయోగిస్తాం. వైకాపాలో ఎవరైనా మంచివాళ్లు ఉండి టీడీపీలోకి వస్తామంటే ఆలోచిస్తాం. మునిగే పడవలో ఉండాలని ఎవరైనా ఎందుకు అనుకుంటారు? ఒక చోట దోపిడీ చేసిన వాళ్లను ఇతర నియోజకవర్గాలకు పంపితే గెలుస్తారా? 5 కోట్ల ప్రజలకు, సైకో జగన్‌కు మధ్య ఈసారి ఎన్నికలు జరగబోతున్నాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**అక్కడ టికెట్ రాలేదని ఇక్కడకు వస్తామంటే ఎలా :** రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం టీడీపీ సన్నద్ధమవుతోంది. అభ్యర్థుల ఎంపికపై దృష్టిసారించింది. దీనికి సంబంధించిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కీలకమైన వ్యాఖ్యలు చేశారు. గతంలో మాదిరిగా కాకుండా ఈసారి త్వరగానే అభ్యర్థులను ప్రకటిస్తామని వెల్లడించారు. పొత్తులో ఉన్నామని, సీట్ల సర్దుబాటు చేసుకుంటున్నామని స్పష్టత ఇచ్చారు. ఈసారి అభ్యర్థుల ఎంపిక విధానం వినూత్నంగా ఉండబోతోందని చెప్పారు. వైసీపీలోని అసంతృప్తులు తమకెందుకని అన్నారు. అక్కడ టిక్కెట్ రాలేదని తమ దగ్గరకు వస్తామంటే తమకు అవసరం లేదన్నారు. వైసీపీలో మంచి వాళ్లు ఉంటే పార్టీలోకి తీసుకునే అంశంపై ఆలోచన చేస్తామన్నారు. మద్యపాన నిషేధం చేయకుంటే ఓటు అడగనని చెప్పిన జగన్‌కు ఇప్పుడు ఓటు అడిగే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. పక్క రాష్ట్రాల్లో ఉండేవాళ్లు ఈ రాష్ట్రంలో ఓటు వేయొద్దని ఎలా చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం సవ్యంగా ఉంటే వాళ్లు వేరే రాష్ట్రాలకు ఎందుకు వెళ్తారని నిలదీశారు. జగన్ చేసేవన్నీ చెత్త పనులే అని మండిపడ్డారు. రుషికొండ మీద టూరిజం హోటల్ పేరుతో రూ. 500 కోట్లతో భవనం కడతారా అని అని నిలదీశారు. రుషికొండలో కట్టడాలు కట్టొద్దని చెప్పినా కొండను తవ్వేస్తారా అని ప్రశ్నించారు. చట్టం సీఎంకు వర్తించదా అని నిలదీశారు. జగన్ లాంటి వాళ్లు రాజకీయాల్లో ఉండడానికి అర్హుడే కాదన్నారు. మూడు నెలల్లో జగన్ ఇంటికి వెళ్తున్నారు..తరలింపు సాధ్యమా.? ఎలా తరలిస్తారని అడిగారు. సమయం వచ్చినప్పుడు ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని చంద్రబాబు హెచ్చరించారు.

# ఆరవ వార్డులో బాబు షూరిటీ - భవిష్యత్తు కుగ్యారెంటీ

**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు పట్టణంలోని 6వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి, ప్రజల కష్ట సుఖాలు తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే, మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా, పథకాలు ప్రవేశపెట్టి, చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెడతారని హామీ ఇచ్చిన నాగేశ్వరరావు. తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, రైతులకు ఆర్థిక సహాయం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, బీసీలకు రక్షణ చట్టం పథకాలను అంకెలతో వివరిస్తూ నాగేశ్వరరావు షూరిటీ బాండ్లను అందజేశారు.రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని నాగేశ్వరావు కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ బాషా, వార్డు నాయకులు షేక్ ఇతర నాయకులు పాల్గొన్నారు...



# విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన జగనన్న... జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్

● సంక్షేమమే పరమావధిగా పేదల కోసం జగనన్న ప్రభుత్వం... పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ



**కందుకూరు,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం స్థానిక సచివాలయం పరిధిలో ఉన్న సుల్తాన్ మొహిద్దిన్ నగర్ వార్డు నందు జరిగినది ఈసందర్భంగా జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పరిపాలన వలన గ్రామాల్లో పట్టణాల్లో విప్లవాత్మకమైన మార్పులు కనిపిస్తున్నాయి అని అన్నారు సచివాలయం వ్యవస్థ ద్వారా ఉద్యోగాలు, రైతు భరోసా కేంద్రాలు, నాడు నేడు కార్యక్రమం ద్వారా విద్యాలయాలు, వైద్యాలయాలు అభివృద్ధి చేస్తున్నారు అని అన్నారు. మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్ అధ్యక్షత వహించారు పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ మాట్లాడుతూ పేదరికం నుంచి ప్రజలంతా బాగుపడాలనే లక్ష్యంతో జగనన్న సంక్షేమాన్ని అందిస్తున్నారు అని అన్నారు సంక్షేమం పరమావధిగా భావించి పేదలకు మేలు జరుగుతుంది అని అన్నారు బి సి సెల్ జిల్లా అధ్యక్షులు జాజుల కోటేశ్వరరావు, జనార్ధన స్వామి ఆలయం చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, వక్ఫ్ బోర్డు సభ్యులు షేక్ సంధానీ బాషా మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో శాసనసభ్యులు మానుగుంట మహీధరరెడ్డి నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి కాబట్టి అభివృద్ధి ప్రధాతను తిరిగి గెలిపించుకునేం దుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు ఈకార్యక్రమం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నేతలు, సచివాలయం కన్వీనర్లు షేక్ అల్లాభక్షు,కరేటిసుబ్బారావు, తలపనేని వరమ్మ, గణేషం గంగిరెడ్డి, పాశం కొండయ్య, తాటికొండ హరిబాబు, షేక్ హమీద్, కూరపాటి వెంకట్రామిరెడ్డి, గొర్రెపాటి శ్రీను , పఠాన్, నగల్ల నారయ్య,ద్రోణాదుల చైతన్య, సచివాలయం అడ్మిన్ సెక్రటరీ కిషోర్ వాలంటీర్లు గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు

# ఏపీలో పది, ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల



**అమరావతి,కలంకౌంటర్ :** ఏపీలో పది, ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూల్ (%వత్ష్ట ఖఅ%) విడుదలైంది. మార్చి నెలలో పది, ఇంటర్ పరీక్షలు నిర్వహించబోతున్నట్లు ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. మార్చి 18 నుంచి పదో తరగతి, మార్చి 1 నుంచి 15 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 5 నుంచి 20 వరకు ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు జరగనున్నాయి.

**పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ఇదే..** 18-03-2024 - ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-1 (గ్రూప్-ఏ ), 18-03-2024 - ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-1 (కాంపోజిట్ కోర్స్) 19-03-2024 - సెకండ్ ల్యాంగ్వేజ్ 20-03-2024 - ఇంగ్లీష్ 22-03-2024 - గణితం 23-03-2024 - ఫిజికల్ సైన్స్ 26-03-2024 - బయోలాజికల్ సైన్స్ 27-03-2024 - సోషల్ స్టడీస్28-03-2024 - ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-2 (కాంపోజిట్ కోర్స్) 28-03-2024 - ఓఎస్-ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1 (సంస్కృతం, అరబిక్, పర్షియన్) 30-03-2024 - ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 (సంస్కృతం, అరబిక్, పర్షియన్)30-03-2024 - ఎస్ఎస్‌సీ వొకేషనల్ కోర్స్ (థియరీ)

# శాంతి భద్రతలకు, ఫ్రెండ్లీ పోలీసింగ్ కు ప్రాధాన్యం - సీఐ ఆవుల వెంకటేశ్వర్లు




**మార్కాపురం,కలంకౌంటర్ :** మార్కాపురం నూతన సీఐ గా ఆవుల వెంకటేశ్వర్లు గురువారం భాద్యతలు స్వీకరించారు. మార్కాపురంలో పనిచేస్తున్న సీఐ భీమా నాయక్ బదిలీపై ఒంగోలు రావడంతో, నెల్లూరు ఎస్సీ ఎస్టీ విభాగంలో సి ఐ గా విధులు నిర్వహిస్తున్న ఆవుల వెంకటేశ్వర్లను మార్కాపురం బదిలీ చేశారు.గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్కాపురం సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలకు, ఫ్రెండ్లీ పోలీసింగ్ కు ప్రాధాన్యత నిస్తానని, అదేవిధంగా అక్రమ ఇసుక రవాణా, అక్రమ మద్యం, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వెంకటేశ్వర్లు తెలిపారు. సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది సీఐ వెంకటేశ్వర్లను మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గా కనమర్లపూడి హరిప్రసాదరావు



**ఒంగోలు,కలంకౌంటర్ :** వాసవి క్లబ్స్ 2024 ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గా కనమర్లపూడి హరిప్రసాదరావు నియమితులయ్యారు. వాసవి క్లబ్ కు హరి ప్రసాదరావు 2010 నుండి సేవలు అందిస్తున్నారు,2011 లో వాసవి క్లబ్ ఒంగోలు విజన్ సెక్రటరీ గా,2012 lo క్లబ్ అధ్యక్షులు గా,2013లో జోన్ చైర్మెన్ గా,2014 లో డిప్యూటీ గవర్నర్ గా,2015 లో డిప్యూటీ గవర్నర్ అడ్మిన్ గా,2016లో dist v 205A కి గవర్నర్ గా,2017 లో ఇంటేనేషనల్ డైరెక్టర్ గా,2018 లో ఇంటేనేషనల్ ట్రెజరర్,2019 లో ఇంటర్నేషనల్ సెక్రటరీ, 2020%డ20221డ%2022 లలో vice president గా,2024 లో ఇంటర్నేషనల్ సీనియార్ వైస్ ప్రెసిడెంట్ చేస్తున్న సేవలను గుర్తించి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవిచంద్రన్ సీనియర్ వైఎస్ ప్రెసిడెంట్ గా నియమించారు. ఈ సందర్భంగా హరిప్రసాదరావు మాట్లాడుతూ తనను సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గా నియమించిన ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ కు ధన్యవాదాలు. వాసవి క్లబ్స్ అభివృద్ధికి తన వంతు కృషిని సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.వాసవి క్లబ్స్ నాయకులు,ఆర్యవైశ్య నాయకులు,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, బంధువులు మిత్రులు హరి ప్రసాద్ కు శుభాకాంక్షలుతెలిపారు.

# జనసేన చేయూత



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** అకస్మాత్తుగా గుండెపోటు తో మరణించిన పున్నారావు కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్ధిక సాయం అందించిన జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ బందరు మండలం పోతేపల్లి పంచాయతీ పరిధిలో నివాసముంటున్న బొర్రపున్నారావు అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారని తెలిపారు వారి కుటుంబాన్ని పరామర్శించి జన సైనికుల సహకారంతో పదివేల రూపాయలు మృతుని భార్యకు అందజేశామని అన్నారు. అకస్మాత్తుగా మరణిస్తే లక్ష రూపాయలు బీమా భాదితకుటుంబానికి వర్తించకపోవడం దారుణమని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి భాదిత కుటుంబానికి పరిహారం అందేలా కృషి చేస్తామని కుటుంబ సభ్యులకు తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, బండిశివ, పవన్, వేముల వెంకటేశ్వరరావు, తోట రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# పేదవాళ్లకు- దోపిడీదారులకు మధ్య ఎన్నికలు

● అనకాపల్లి జిల్లా యలమంచిలిలో విశ్రాంత ఉద్యోగులతో లోకేశ్ ముఖాముఖి ● గ్రూప్-1, 2 అభ్యర్థుల వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచాలి ● సీఎం జగన్ కు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ లేఖ

**అనకాపల్లి జిల్లా యలమంచిలి,కలంకౌంటర్ :** కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ది పొందాలనేదే వైసీపీ కుట్ర అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. అధికారంలోకి రాకముందు చాలా హామీలిచ్చారని, ప్రభుత్వం ఏర్పాటు చేశాక ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారని, అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. యువగళం పాదయాత్రలో భాగంగా అనకాపల్లి జిల్లా యలమంచిలిలో విశ్రాంత ఉద్యోగులతో లోకేశ్ ముఖాముఖి మాట్లాడారు. పేదవాళ్లకూ వైసీపీ దోపిడీదారులకు మధ్య ఎన్నికలు జరగబోతున్నాయని చెప్పారు. అడ్డగోలుగా దోచుకోవడమే వైసీపీ పనిగా పెట్టుకుందని విమర్శించారు. ఇసుక, మద్యం ఇలా ప్రతి దాంట్లో దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీని మొత్తం ప్రక్షాళన చేయాల్సిన అవసరముందన్నారు.

**గ్రూప్-1, 2 అభ్యర్థుల వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచాలి :** గ్రూప్-1, 2 పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల వయో పరిమితిని 44 ఏళ్లకు పెంచాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ డిమాండ్ చేశారు. వార్షిక జాబ్ క్యాలెండర్ జారీలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్‌కు లేఖ రాశారు. ఉద్యోగాల భర్తీలో తెలంగాణ విధానాన్ని ఏపీలోనూ అమలు చేయాలని లేఖలో పేర్కొన్నారు. నాలుగున్నరేళ్ల నిర్లక్ష్యం యువత భవితను నాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు దగ్గర పడుతున్నందున నోటిఫికేషన్ల పేరుతో మరోసారి వంచనకు సిద్ధమయ్యారని లోకేశ్ విమర్శించారు.

**యలమంచిలిలో లోకేష్‌కు వినతిపత్రం సమర్పించిన ప్రజలు :** యలమంచిలి అసెంబ్లీ నియోజక వర్గంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ యువగళం పాదయాత్ర కొనసాగుతోంది. యలమంచిలి కోర్టు రోడ్డులో పట్టణ ప్రజలు పలు సమస్యలపై లోకేష్‌కు ప్రజలు వినతిపత్రం సమర్పిస్తున్నారు. 8 శివారు గ్రామ పంచాయతీలను ప్రభుత్వం యలమంచిలి మున్సిపాలిటీలో విలీనం వలన ఇబ్బందులు లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. టిడ్కో ఇళ్లకు గత



పాలనలో ఉన్న లబ్ధిదారుల పేర్లను వైసీపీ ప్రభుత్వం వచ్చాక తొలగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. టీడీపీ - జనసేన అధికారంలోకి వచ్చాక అన్ని సమస్యలు పరిష్కరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. టిడ్కో ఇళ్లను పూర్తిచేసి గతంలో లబ్ధిదారులకే ఇళ్లు అందించేలా చర్యలు తీసుకుంటామని యువనేత భరోసా ఇచ్చారు. అలాగే పాదయాత్రలో లోకేష్‌ను న్యాయవాదులు కలిశారు. తమ ఎదుర్కుంటున్న సమస్యలను వినతిపత్రం ద్వారా లోకేష్‌కు అందజేశారు. కొత్తపాలెం సమీపంలో ఇటీవల తుఫానుకు దెబ్బతిన్న వరి పంటను లోకేష్ పరిశీలించారు.

# క్విజ్ పోటీల్లో విజేత లకు ప్రశంసా పత్రాలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఇంటాక్ భారత జాతీయ కళా సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ మచిలీపట్నం చాప్టర్ స్థానిక జవ్వారు పేట లోని లోని రామ కృష్ణ పబ్లిక్ స్కూల్ లో క్విజ్ పోటీలు నిర్వహిచారు. 80మంది విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహం తో క్విజ్ పోటీ లో పాల్గొన్నారు. సంస్థ కన్వీనర్ డా ఉడత్తు శ్రీనివాసరావు మాట్లాడుతూ మాట్లాడుతూ ఇటువంటి పోటీలవల్ల పోటీ తత్వం అలవడుతుందని తద్వారాసంపూర్ణ వ్యక్తిత్వవికాసానికి తోడ్పడుతుందన్నారు ముఖ్య అతిధి అర్బన్ బ్యాంక్ చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యే శ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఇటువంటి పోటీలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు విశిష్ట అతిధి కార్పొరేటర్ ప్రసన్న మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఇటువంటి పోటీలలో పాల్గొనాలని పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమం లో డా ఉడత్తు శ్రీనివాస రావు,సయ్యద్ పీర్, మాజేటి లక్ష్మి కాంతం, యెండూరి వెంకట సుధ , పాఠ శాల ప్రధానోపాధ్యాయులు చిత్తజల్లు రామ కృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు.

# కొండపి సెక్టార్లు మూడవ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

● 25 సెంటర్లు తాళాలు పగల కొట్టి తెరిచిన అధికారులు



**కొండపి, కలంకౌంటర్ :** కొండపి సెక్టార్ పరిధిలో మూడవ రోజు అంగన్వాడీ టీచర్లు ఆయాలు అంగన్వాడీ కేంద్రాలను మూసి కొండపి సర్టారు పరిధిలో మండల కేంద్రాల్లో సమ్మె నిర్వహించారు. ఒకపక్క సమ్మె జరుగుతుంటే మరొక పక్క ప్రభుత్వం 25 అంగన్వాడి స్కూల్ తాళాలు పంచాయితీ సెక్రటరీలు, మహిళా పోలీసుల ఆధ్వర్యంలో పగలగొట్టి అంగన్వాడి స్కూల్ లను తెరిచారని, తరువాత వాటికి కొత్త తాళాలు వేశారని కొండపి సిడిపిఓ మాధవి లత తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న కర్లపాలెం ఫోటోగ్రాఫర్స్

● మోహన్ భార్యకు 17000 ఆర్ధిక సహాయం అందిస్తున్న ఫోటోగ్రాఫర్స్



**కర్లపాలెం( బాపట్ల జిల్లా ),కలంకౌంటర్ :** కర్లపాలెం మండలం పేరల్లిపాడు గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ మోహన్ ఇటీవల కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబానికి 17,000 రూపాయలను కర్లపాలెం ఫోటోగ్రాఫర్స్ అందరూ కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, అశోక్ ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్సిడీ 996 కోట్లు విడుదల

● బాధ్యతలను స్వీకరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,కలంకౌంటర్ :** రాష్ట్ర సచివాలయంలో ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ మంత్రిత్వ శాఖల బాధ్యతలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గురువారం స్వీకరించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు కల్పిస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం సబ్సిడీని 374 కోట్ల రూపాయలు ఆర్టీసీకి విడుదల చేస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క తొలి సంతకం చేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని 10 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా 298 కోట్ల రూపాయలను వైద్య ఆరోగ్య శాఖకు విడుదల చేస్తూ రెండవ సంతకం చేశారు. విద్యుత్ సబ్సిడీ 996 కోట్ల రూపాయలు విడుదల ఫైలు పై సంతకం చేశారు. సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్ల కొరకు 75 కోట్ల రూపాయలు వివిధ శాఖల మంజూరుకు సిఫారసు చేసిన ఫైలుపై సంతకం చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి



**కందుకూరు,కలంకౌంటర్ :** టిటిడి కళ్యాణమండపం నందు కందుకూరు వాస్తవ్యులు కొచ్చర్ల రవిచంద్రబాబు , మాధవి ల కుమారుడు కృష్ణ కాంత్ వెడ్స్ పూజిత వివాహ మహోత్సవ ఆహ్వానానికి కందుకూరు శాసనసభ సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షుడు గా నవీన్ కుమార్





**కడప,కలంకౌంటర్ :** అన్నమయ్య జిల్లా ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షునిగా సని శెట్టి నవీన్ కుమార్ ఎన్నికైనట్లు మహాసభ ప్రతినిధి పల్లపోతు వెంకటేశ్వర్లు తెలిపారు.

# నారా లోకేష్ ను కలిసిన యలమంచిలి పట్టణ ప్రజలు



**విజయవాడ, కలంకౌంటర్ :** యలమంచిలి కోర్టు రోడ్డులో పట్టణ ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 8 శివారు గ్రామ పంచాయతీలను ప్రభుత్వం యలమంచిలి మున్సిపాలిటీలో విలీనం చేసింది. దీంతో మాకు ఉపాధిహామీ పథకం అమలుకాక ఇబ్బంది పడుతున్నాం. యానాద్రి కాలువ వచ్చినప్పుడల్లా మా ప్రాంతం ముంపుకు గురవుతోంది. రైల్వే గేటు ఎక్కువసేపు మూసేయడం, ఫ్లైఓవర్ బ్రిడ్జి పూర్తి కాకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. రోడ్లు, మౌలిక సదుపాయాలు సరిగా లేవు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో మంచినీటి కొరత అధికంగా ఉంది. టిడ్కో ఇళ్లకు గత పాలనలో ఉన్న లబ్ధిదారుల పేర్లను వైసీపీ ప్రభుత్వం వచ్చాక తొలగించారు. నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించాలని కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ జగన్ ప్రభుత్వానికి పన్నులపేరుతో ప్రజలను అడ్డగోలుగా దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ స్థానిక సంస్థల అభివృద్ధిపై లేదన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా కేంద్రం ఇచ్చే నిధులనుకూడా వాడుకోలేని దద్దమ్మ సీఎం జగన్. తమను ముఖ్యమంత్రిని చేసిన ప్రజలకు కనీసం గుక్కెడు నీళ్లివ్వలేని అసమర్థుడు జగన్. టిడిపి-జనసేన అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేసి పట్టణాలు, పల్లెల్లో ఇంటింటికీ కుళాయి ద్వారా మంచినీటిని అందిస్తాం. పట్టణాల్లో విలీనం అయిన గ్రామాలకు ఉపాధి పథకం అమలయ్యేలా కేంద్రంతో మాట్లాడతాం. టిడ్కో ఇళ్లను పూర్తిచేసి గతంలో లబ్ధిదారులకే ఇళ్లు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. యలమంచిలిలో ఫ్లైఓవర్ బ్రిడ్జి పూర్తిచేసి పట్టణ ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తొలగిస్తాం. విద్యార్థుల సంఖ్యను బట్టి పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలిస్తామన్నారు.

# వైసీపీ, టీడీపీది వ్యక్తిగత స్వార్థం

● కేంద్రంలో కాంగ్రెస్ వస్తేనే రాష్ట్రానికి న్యాయం ● ఎమ్మెల్యేలు, మాజీలు, కీలక నేతలు టచ్ లో ఉన్నారు ● ఈ నెల 21న ఏపీకి సంబంధించి ఢిల్లీలో కీలక సమావేశం ● సంస్థాగతంగా బలోపేతంపైనే దృష్టి ● పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు




**విజయవాడ,కలంకౌంటర్ :**ఏపీసీసీ ఆధ్వర్యంలో గడిచిన రెండు రోజులుగా విజయవాడ ఆంధ్రరత్న భవన్ లో జరుగుతున్న వరుస సమావేశాలకు సంబంధించి పలు అంశాలను పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు గురువారం మీడియాకు వివరించారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు సంజయ్ గాంధీ జయంతి సందర్భంగా పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు తో పాటు ముఖ్య నేతలు అందరూ ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సీడ్ల్యుసీ సభ్యులు, కేంద్ర మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఏపీసీసీ కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్న ఈ సమావేశంలో పార్టీని వ్యవస్థాగతంగా బలోపేతం చేయడంపైనే ప్రధానంగా ద్రుష్టి కేంద్రీకరించినట్లు ఆయన వివరించారు. ఏఐసీసీ కార్యదర్శులు సీడీ మెయప్పన్, క్రిష్టోఫర్ తిలక్, కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం, కార్యనిర్వహక అధ్యక్షులు మస్తాన్ వలి, జంగా గౌతం, సుంకర పద్మశ్రీ, రాకేష్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ఆర్గనైజేషన్స్ ఆర్.శ్రీరామ్ మూర్తితో పాటు జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కూడా పాల్గొన్న ఈ సమావేశంలో క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి సంబంధించిన పలు అంశాలు చర్చించి వారి నుంచి కొన్ని సూచనలను తీసుకున్నారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ ఐదేళ్లు పాలించిన చంద్రబాబు, నాలుగున్నరేళ్లు అధికారంలో ఉన్న జగన్ వారి వ్యక్తిగత స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలైన వైసీపీ, టీడీపీలు సొంత లాభం కోసం పనిచేసుకునే పార్టీలని విమర్శించారు. రాష్ట్ర హక్కులు, నిధుల కోసం పాటుపడే పార్టీ కాంగ్రెస్ ఒక్కటేనని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు స్పష్టం చేశారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో విభజన హామీలకు సంబంధించి ఒక్కదానిని కూడా ఆ తరువాత వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేయలేదని ఆయన మండిపడ్డారు. ప్రత్యేక హోదా, పోలవరం, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, రైల్వే జోన్ వంటి ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చిన వివిధ హామీలు నెరవేరాలంటే కేంద్రంలో కాంగ్రెస్ రావడమే మార్గమని, నేతలు, కార్యకర్తలు ఆ దిశగా క్రుషి చేయాలని చెప్పారు. రాష్ట్ర హక్కులను, హామీలను సాధించడంలో తెలుగుదేశం, వైసీపీలు పూర్తిగా విఫలం చెందాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఇప్పుడు ప్రజలందరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన విజయాలు తరువాత, ఏపీలోనూ కాంగ్రెస్ అధికారం చేపడితే బావుంటుంది అని ప్రజలు భావిస్తున్నారన్నారు. గడిచిన తొమ్మిదిన్నరేళ్లుగా ప్రాంతీయ పార్టీలు రాష్ట్రాన్ని మోసం చేసిన విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ గమనించారని తెలిపారు. దానికి అనుగుణంగానే మంచి మేనిఫేస్టోతో ప్రజల్లోకి వెళ్లడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు. డిసెంబర్ 21వ తేది ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి అత్యంత కీలకమైన, హైలెవల్ డెలిగేషన్ మీటింగ్ ఉంటుందని పీసీసీ అధ్యక్షుగు గిడుగు రుద్రరాజు తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, ఇన్చార్జ్ కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన ఎన్నికల ప్రణాళిక ఖరారు అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఆంధ్రరత్న భవన్ లో పార్టీ విభాగాలు, ముఖ్య నేతలతో మూడు రోజులు జరిగే సమావేశ వివరాలను డిసెంబర్ 21న ఢిల్లీ పెద్దల ద్రుష్టికి తీసుకెళ్లి, వారి సలహాలు, సూచనలతో ఎన్నికలకు సంబంధించి భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తామని గిడుగు రుద్రరాజు వెల్లడించారు. వైసీపీ ఇన్చార్జ్ ల మార్పు వ్యవహారంపై పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ ఒక చోట చెల్లని కాణీ మరో చోట ఎలా చెల్లుతుందని ఎద్దేవా చేశారు. దళిత పక్షపాతి అని చెప్పుకునే వైసీపీ నేతలు ప్రస్తుతం ఇన్చార్జ్ ల మార్పులన్నీ రిజర్వ్ డ్ నియోజకవర్గాలలోనే చేస్తున్నారని, దీనిపై ప్రజలు కూడా గందరగోళంలో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పనితీరుకు సంబంధించిన కొలమానం ముఖ్యమంత్రి పనితీరు, పథకాలేనని, మార్పు జరగాలంటే.. సీఎం మార్పు జరగాలని తెలిపారు. అదికాకుండా ఎన్ని చేసినా కొత్త సీసాలో పాత సారానే అన్నారు. ఎమ్మెల్యేలను మార్చితే ఉపయోగం ఏమిటని ఈ సందర్భంగా ప్రశ్నించారు. అయినా అవన్నీ వైసీపీ అంతర్గత వ్యవహారమని స్పష్టం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్, కాంగ్రెస్ రెండు పదాలూ కాంగ్రెస్ పార్టీవేనని తెలిపారు. ఆ రెండింటినీ వదిలి ప్రజల్లోకి వెళ్లాలని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు వైసీపీ నేతలకు సవాలు విసిరారు. ఇప్పుడు రాష్ట్రంలో అమలవుతున్నవన్నీ... గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలేనని స్పష్టం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేది ఒరిజినల్ కాదు డూప్లికేట్ అని ప్రజలు ఇప్పటికే గుర్తించారని పీసీసీ అధ్యక్షులు పేర్కొన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలతో పాటు వివిధ పార్టీల నేతలూ తమకు టచ్ లో ఉన్నారని మరోసారి పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు స్పష్టం చేశారు. వైసీపీ నేతల విమర్శలపై మాట్లాడుతూ చంద్రబాబు, జగన్ లు ఇద్దరూ కాంగ్రెస్ పార్టీ నుంచే గెలిచి తమ రాజకీయ జీవితాన్ని ప్రారంభించారని... గుర్తు చేశారు. భావ సారూప్యత ఉన్న పార్టీలు, గ్రూపులను కలుపుకుని ముందుకు వెళ్తామని తెలిపారు. డిసెంబర్ 21న ఢిల్లీ వెళ్లినప్పుడు సీపీఐ, సీపీఎం అగ్రనేతలను కలిసే ప్రయత్నం చేస్తానని ఆయన చెప్పారు. పీసీసీ సోషల్ మీడియా విభాగం, ఏపీ కాంగ్రెస్ పార్టీ ఫేస్ బుక్, ఇన్ స్టా, ట్విటర్ అధికారిక పేజీలకు సంబంధించిన క్యూర్ కోడ్ లను పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ప్రారంభించారు. సోషల్ మీడియాతో ప్రజలను పార్టీకి మరింత దగ్గర చేసే విధంగా పార్టీ కార్యకర్తలు, నేతలూ చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# "గెలుపు మనదే" 2024 డైరీని ఆవిష్కరించిన చంద్రబాబు



**అమరావతి,కలంకౌంటర్ :** టీడీపీ యువనాయకుడు వల్లూరు కిరణ్ రూపొందించిన "గెలుపు మనదే" 2024 నూతన సంవత్సరం డైరీనీ మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో వల్లూరు కిరణ్ చురుకుగా పాల్గొంటూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని, అందుకుగాను తాను రూపొందించిన డైరీకి "గెలుపు మనదే" అని శీర్షిక పెట్టినట్లు వల్లూరు కిరణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యులు టీ.డీ జనార్ధన్, వర్ల రామయ్య, దారపనేని నరేంద్ర, పాతర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరికలు





**అమరావతి,కలంకౌంటర్ :** టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో కదిరి, ఏలూరు నియోజకవర్గాలకు చెందిన వైసీపీ నేతలు తెలుగు దేశంలో చేరారు. సత్యసాయి జిల్లా కదిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి సుమారు 200 కుటుంబాలకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. అదే విధంగా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి మరడాని రంగారావు పార్టీలో చేరారు. ఆయన గతంలో టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేశారు. ఆయనతో పాటు ఏలూరు నియోజకవర్గానికి చెందిన ఆటో యూనియన్ లీడర్ నగరబోయిన లీలా కృష్ణ పార్టీలో చేరారు. వీరి అనుచరులు, మద్దతు దారులు 100 మందికి పైగా తెలుగు దేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వ విధానాలతో తాము ఎలా నష్టపోయామో రెండు నియోజకవర్గాల నేతలు వివరించారు. కదిరిలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని, తమ పక్క నియోజకవర్గం అయిన పులివెందులలో కూడా తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని పార్టీలో చేరిన కార్యకర్తలు తెలిపారు. స్వేచ్ఛగా ఓటింగ్ జరిగితే పులివెందులలో కూడా జగన్ కు ఇబ్బంది తప్పదని కదిరి నుంచి వచ్చిన కార్యకర్తలు తెలిపారు. పార్టీలో చేరిన ఆటో యూనియన్ నేతలు మాట్లాడుతూ పోలీస్ ఫైన్ లు, పన్నులు, పెట్రో ధరలు, బాదుడుతో తాము ఎంత నష్టపోతున్నామో వివరించారు. మద్యం ధరలతో తమ కుటుంబాలు ఎలా శిధిలం అవుతున్నాయో వారు వివరించారు. అన్ని వర్గాల్లో వైసీపీ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని, ప్రజలు తీవ్ర కష్టాలు పడుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కందికుంట వెంకటప్రసాద్, బడేటి రాధాకృష్ణ, చింతమనేని ప్రభాకర్, గన్ని వీరాంజయనేయులు, వలవల బాబ్జి, రవి మందలపు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ల సమస్యలు పరిష్కారానికి వినతి



**విజయవాడ,కలంకౌంటర్ :** మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద అంగనవాడి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ అంగన్వాడీల కోరికపై వారి సమస్యలను జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం మంగళగిరిలో రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు వినతి పత్రాన్ని అందజేసి రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి సమస్యల పట్ల జనసేన పార్టీ నుండి వారికి మద్దతు ప్రకటించి వారి న్యాయ-ంమైన కోరికలు నెరవేరేల చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లారు సానుకూలంగా స్పందించిన పవన్ కళ్యాణ్ తప్పకుండా వారికి జనసేన పార్టీ అండగా ఉంటుందని వారి న్యాయమైన కోరికల పట్ల స్పందిస్తూ వారికి జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు, జనసేన పార్టీ యూత్ అధ్యక్షులు కునపూరెడ్డి ప్రసాద్, డివిజన్ ఇంచార్జీలుకొల్లపల్లి గణేష్ , నరహర శెట్టి రామ్జ్యోతి, నరసింహ పాల్గొన్నారు




# పేదల బతుకులు మారుస్తాం





(మొదటిపేజీ తరువాయి)

కిడ్నీ రీసెర్చ్ సెంటర్–200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సీఎం జగన్ గురువారం ప్రారంభించారు. అలాగే రూ.700 కోట్ల వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టును ప్రారంభించి, జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా పలాస బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ ఎన్నికలు వచ్చే సరికి ఎత్తులు, పొత్తులు, చిత్తులు మీద చంద్రబాబు ఆధారపడతారు. తెలంగాణలో తన దత్తపుత్రుడిని పోటీలో పెట్టారు. నాన్ లోకల్ ప్యాకేజీ స్టార్..బాబు ఇంకో పార్ట్‌నర్. ఆంధ్రా పాలకులకు చుక్కలు చూపిస్తానని తెలంగాణలో డైలాగులు కొడతాడు. తెలంగాణలో ఆంధ్రా ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడిన దత్తపుత్రుడికి డిపాజిట్లు కూడా రాలేదు. ఉత్తరాంధ్రకు చంద్రబాబు, దత్తపుత్రుడు చేయని ద్రోహం లేదు. ఇండిపెండెంట్‌గా నిలబడిన చెల్లెమ్మ బర్రెలక్కకు వచ్చిన ఓట్లు కూడా దత్తపుత్రుడికి రాలేదని సీఎం ఎద్దేవా చేశారు. విశాఖను పరిపాలన రాజధాని చేస్తామంటే అడ్డుకుంటున్నారు. విశాఖకు సీఎం వచ్చి ఉంటానంటే చంద్రబాబు, అనుంగు శిష్యులు ఏడుస్తున్నారు. నాన్ లోకల్స్ పక్క రాష్ట్రంలో ఉండి మన రాష్ట్రంలో ఏం చేయాలో నిర్ణయిస్తామంటారని సీఎం ధ్వజమెత్తారు. ఉద్దానం అంటే ఉద్యానవనం అని అర్థం. ఉద్దానం ప్రజల బాధను పాదయాత్రలో చూశాను. ఇచ్చిన మాట ప్రకారం కిడ్నీ రీసెర్చ్ సెంటర్ తీసుకువచ్చాం. ఉద్దానం సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చాం. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చాం. దాదాపు రూ.85కోట్లతో నిర్మాణాలు చేపట్టాం. సురక్షిత మంచి నీటి కోసం రూ.700కోట్లు ఖర్చు చేస్తున్నాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు కిడ్నీ రీసెర్చ్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా అ?త్యున్నత ప్రమాణాలతో వైద్యసేవలు అందిస్తున్నాం. కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేసే వ్యవస్థను కూడా అందుబాటులోకి తెస్తామని సీఎం పేర్కొన్నాం. కిడ్నీ వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు జిల్లాలోని ఏడు మండలాల్లో స్క్రీనింగ్ పరీక్షలు చేయిస్తున్నాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు అందిస్తున్నాం. విలేజ్ క్లినిక్, ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు అండగా ఉన్నామని సీఎం అన్నారు. పేదవాడిని ఎలా ఆదుకోవాలి, పేదవాడికి ఎలా తోడుగా ఉండాలి, పేదరికం నుంచి ఎలా లాగాలి, ఎలా బతుకులు మార్చాలని అనే తాపత్రయం మీ బిడ్డకు మాత్రమే ఉంది. తేడా ఇదీ అని గమనించాలని కోరారు.

# తమ్మినేని సుజాత రెడ్డి ని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే బుర్రా, దేవకీ



రాష్ట్ర వైఎస్ఆర్సిపి మహిళా కార్యదర్శిగా కనిగిరి నియోజకవర్గానికి చెందిన తమ్మినేని సుజాత రెడ్డిని నియమించిన సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ తో కలిసి రాష్ట్ర వైఎస్సార్ సీపీ నాయకులు, వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలకు అన్ని రంగాల్లో, పార్టీ పదవుల్లో ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు. కనిగిరి నియోజకవర్గానికి సుజాత రెడ్డిని కార్యదర్శిగా నియమించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. తమ్మినేని సుజాత రెడ్డి పార్టీ పటిష్టతకు ఎంతగానో కృషి చేసిందని, ఆమె కృషిని గుర్తించి జగన్మోహన్ రెడ్డి కార్యదర్శి పదవిని ఇచ్చారని అన్నారు. సుజాత రెడ్డి మాట్లాడుతూ తనకు కార్యదర్శి పదవికి రావడానికి కారణమైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్ కి, తనను ఘనంగా సన్మానించిన దేవకీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరుగు మురళి తమ్మినేని శ్రీరాములు రెడ్డి, శ్రీహరి రెడ్డి, చంటి,అచ్చల శ్రీనివాసరెడ్డి, దశరథ తదితరులు పాల్గొన్నారు.

**–రవికుమార్,9346935672**










Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com